మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

జానంపేట పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

పిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న కలెక్టర్ విజేంద్రబోయి

మూసాపేట, మార్చి 19 ప్రభాతవార్త : ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నందున, ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ విజయేందిర ఆదేశించారు. బుధవారం ఆమె మూసాపేట మండలం జానం పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించే లా అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. ఓపి విభాగంలో ఆసుపత్రికి వచ్చే ఔట్ పేషంట్‌ల వివరాలు తెలుసు కున్నారు.ఓపిలో ఎటువంటి రకాల కేసులు వస్తున్నాయి తెలుసుకున్నారు. వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వడదెబ్బ కు తగిన చికిత్స అందించాలని, వేసవిలో జాగ్రత్తలపై రోగులకు అవగాహన కలిగించాలని సూచించారు. ఇన్ పేషంట్ వార్డ్, ల్యాబ్, ఔషధాలను నిల్వ ఉంచిన డ్రగ్ స్టోర్, ప్రసూతి తదితర విభాగాలను పరిశీలించారు. వైద్య సేవల కోసం పీహెచ్‌సికి వచ్చిన రోగులను పలకరించి, వారికి అందుతున్న వైద్య సేవల తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, కాలం చెల్లిన ఔషధాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వాటి స్థానంలో కొత్త స్టాక్‌ను వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో డెలివరీల పేషంట్ల గురించి తెలుసుకున్నారు. మార్చి నెలలో ఇప్పటి వరకు 10 డెలివరీలు చేసినట్లు తెలిపారు. హైరిస్క్ కేసులు ఉన్నాయా తెలుసుకున్నారు. ప్రతి నెల గర్భిణీల జాబితా ప్రకారం వారికి చెకప్‌లు వైద్య సేవలు అందించాలని అన్నారు. హాస్పిటల్‌కి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం జాగ్రత్తలు పాటించాలని సూచించారు అలాగే ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్ షబానా తదితరులు ఉన్నారు.

కుల గణన బిల్లుల ఆమోదం చారిత్రాత్మకం

హామీల అమలులో చిత్తశుద్ధి చాటుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి 19 ప్రభాతవార్త : బిసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మక విషయమని, దేశ చరిత్రలోనే ఇలాంటి బిల్లును చట్టబద్ధత చేసింది తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారేనని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ముందు కామారెడ్డి, చేవెళ్లే డిక్లరేషన్లలో ప్రకటించిన హామీలకు కట్టుబడి నేడు బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టబద్ధత చేసి కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతను చాటుకుందని ఆయన తెలిపారు. ఇలాంటి చారిత్రాత్మక విషయాలను ఎప్పటికీ జ్ఞాపకం ఉండేలా గ్రామ గ్రామాన సంబరాలు చేసుకొని, ఆనందాన్ని ప్రతి ఇంటికి చేరవేసేలా కార్యక్రమాలను నిర్వహించుకుందాం అన్నారు.

ద్విచక్ర వాహనంపై ఉపాధి పనులు

పరిశీలించిన కలెక్టర్

ద్విచక్రవాహనంపై జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్

మల్దకల్, మార్చి 19 ప్రభాతవార్త : బుధవారం మల్దకల్ మండలంలోని పెద్దొడ్డి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను, నర్సరీలలో మొక్కల పెంపకం పనులను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ద్విచక్ర వాహనంపై వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది.

ఇసుక రీచులను వెరిఫై చేసి

నివేదిక సమర్పించాలి

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

వనపర్తి టౌన్, మార్చి 19 ప్రభాతవార్త: జిల్లాలో స్థానిక అవసరాలకు మేరకు ఇసుక వాడుకోవడానికి అందుబాటులో ఉన్న రీచులను వెరిఫై చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లుతో కలిసి జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక అవసరాల మేరకు ఇసుక వాడుకోవడానికి అందుబాటులో ఉన్న రీచులను వెరిఫై చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఖిల్లా ఘన్పూర్ మండల పరిధిలోని కమాలుద్దీన్‌పూర్, పెద్దమందడి మండల పరిధిలోని చిలకటోని పల్లి, మదనాపురం మండల పరిధిలోని కరివేన, దుప్పల్లి, ఆత్మకూరు మండల పరిధిలోని వీరరాఘవపురం రీచ్‌లను వెరిఫై చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, జిల్లాలో అక్రమంగా ఫిల్టర్ ఇసుక దందా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అంతేకాకుండా జిల్లాలో అనుమతిలేకుండా అక్రమంగా ఇసుకను తరలించడానికి వీలులేదని, ఎవరైనా ఇసుక అవసరం ఉంటే మన ఇసుక వాహనం ద్వారానే బుక్ చేసుకోవాలని సూచించారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో మైనింగ్ అధికారి గోవింద రాజు, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, సి సెక్షన్ సూపరింటెండెట్ కిషన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాళాలు వేసిన

ఇండ్లే వాళ్ల టార్గెట్

- పగటి పూట ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల అరెస్టు
- జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు

జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

4

దొంగతనం చేసిన సొమ్ము రూ.3 లక్షల నగదు 2.6 తులాల బంగారం

ఎస్కలేటర్లతో పనులు

ముమ్మరం

- ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో కొనసాగుతున్న రెస్క్యూ
- నిరంతరాయంగా కొనసాగుతున్న ఊట నీటి తొడివేత ప్రక్రియ

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 19 ప్రభాతవార్త : టన్నెల్‌లో టీబీఎం ప్లాట్ ఫాం కత్తిరించే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఎస్కలేటర్లతో మట్టి తీసే పనులు ముమ్మరంగా నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, ఊట నీటి తొడివేత ప్రక్రియ కొనసాగుతుందని డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్‌లు తెలిపారు. బుధవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులు, ఆర్మీ అధికారి కల్నల్ పరీక్షిత్ మెహర, వికాస్‌సింగ్, ఎన్‌డిఆర్‌ఎఫ్ అధికారులు డా. హరీష్, సింగరేణి ఉన్నత అధికారి బైద్య, ఎస్‌డిఆర్‌ఎఫ్ అధికారి హరినాథ్ రెడ్డి, ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, అన్వి రోబోటిక్ ప్రతినిధులు విజయ్, అక్షయ్, హైడ్రా, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, దక్షిణ మధ్య రైల్వే అధికారులతో, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక బృందాలతో సహాయక చర్యల వేగవంతానికై ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, పలు సూచనలు సలహాలు ఇస్తున్నట్లు తెలియజేశారు. టన్నెల్ లోపల టీబీఎం (టన్నెల్ బోరింగ్ మెషిన్) ప్లాట్‌ఫాం కత్తిరించే ప్రక్రియ, ఎస్కలేటర్లతో మట్టి తొలగింపు, అలాగే ఊట నీటి తొడివేత వంటి పనులను పర్యవేక్షిస్తూ సహాయక బృందాలలో సమన్వయం కుదురుస్తూ సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 800, టన్నుల స్టీల్ ను లోకో ట్రైన్ ద్వారా, 800, టన్నుల మట్టిని, కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. డి1, డి2 ప్రదేశాలలో సహాయక బృందాలచే చేపడుతున్న పనులు అత్యంత వేగంగా కొనసాగుతున్నాయని, డి1, డి2 ప్రదేశాలలో జరుగుతున్న తవ్వకాలలో అడ్డంకిగా ఉన్న టీబీఎం భాగాలను అల్ట్రా థర్మల్ కట్టర్ల ద్వారా తొలగిస్తూ, మట్టిని ఎస్కలేటర్ల ద్వారా కన్వేయర్ బెల్ట్ గుండా బయటకు తరలిస్తున్నట్లు, నాలుగు ఎస్కలేటర్లు, బాబ్ క్యాట్లు నిరంతరాయంగా మట్టి, స్టీల్ తొలగించే పనుల్లో నిమగ్నమైనట్టు తెలిపారు. ఈ ప్రదేశాల వరకు లోకో ట్రైన్ ట్రాక్ పునరుద్ధరణ కార్యక్రమాన్ని కూడా వేగవంతం చేస్తున్నట్లు తెలియజేశారు. సహాయక బృందాలచే బురద మట్టిని వాటర్ జెట్, సహాయంతో తొలగిస్తున్నట్లు, సహాయక బృందాలు సమన్వయంతో రెట్టింపు వేగంతో సహాయక చర్యలు చేపడుతూ, డి1, డి2 ప్రాంతాల్లో సహాయక చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. సహాయక బృందాల ఉన్నతాధికారులు టన్నెల్ లోపల ప్రమాద ప్రదేశంలో ప్రత్యక్షంగా ఉండి సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు నిరంతరం శ్రమిస్తూ, సహాయక పనులను పర్యవేక్షిస్తూ, సహాయక బృందాల మధ్య సమన్వయం కుదురుస్తూ, సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

సమీక్షలో మాట్లాడుతున్న అధికారులు

వసతి గృహాలలో మౌలిక

సదుపాయాలు కల్పించాలి

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

మహబూబ్‌నగర్,మార్చి19 ప్రభాతవార్త:ఎస్‌సి,ఎస్‌టి,బిసి, మైనార్టీ గురుకులపాఠశాలలు,సంక్షేమ వసతిగృహాలు, కెజిబివిలలో మౌలిక వసతులు కల్పించాలని స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు.బుధవారం కలెక్టర్‌కార్యాలయంలో మినీ సమావేశ మందిరంలో ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీ గురుకులపాఠశాలలు, సంక్షేమ వసతిగృహాల ఆర్‌సిఓలు,డిసిఓలు, సంక్షేమ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి,ప్రిన్సిపాల్‌లతో సమావేశం నిర్వహించారు. బాలికల గురుకులాలు, వసతి గృహాలలో సి.సి.కెమెరాలు పని చేసే స్థితిలో ఉండాలని అన్నారు. అదనపు టాయిలెట్‌లు అవసరం ఉన్నచోట ప్రతి పాదనలు సమర్పించాలని అన్నారు. ప్రైవేట్ భవనాలు ఉన్నచోట భవన యజమాని అనుమతి ఉండి, స్థలం ఉంటే అదనపు టాయిలెట్లు అత్యవసరం ఉంటే ప్రతిపాదనలు పంపించాలని,అత్యవసర చిన్న రిపేర్‌లు ఉంటే వెంటనే చేపట్టాలని, కిచెన్, వంటగది,పరిసరాలు పరిశుభ్రతగా ఉండాలని అన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతోనే

బాలింత మృతి

- తలకొండపల్లి మండలం రాంపూర్

గ్రామానికి చెందిన బాలింత శ్యామల (26) మృతి

- వైద్యుల నిర్లక్ష్యమే నంటూ

మృతురాలి కుటుంబ సభ్యుల ఆందోళన

రాస్తారోకో చేస్తున్న కుటుంబ సభ్యులు

కల్వకుర్తి, మార్చి 19 ప్రభాతవార్త:కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం చోటుచేసుకుంది. ప్రసవానికి వచ్చిన మహిళ ప్రాణాలు కోల్పోయిన ఘటన చోటు చేసుకుంది. కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన శ్యామల(26) నిండుగర్భంతో ప్రసవం కోసం ప్రభుత్వాసుపత్రిలో అడ్మిట్ అయ్యింది.మంగళవారం రాత్రి శ్యామలకు సీజేరియన్ చేయడంతో ఆడపిల్ల పుట్టింది తల్లి,బిడ్డ క్షేమంగానే ఉన్నారని కుటుంబ సభ్యులకు వైద్యులు తెలిపారు. అంతలోనే అరగంట గడవకముందే శ్యామలకు తీవ్ర రక్తస్రావం అవుతుండటంతో పరిస్థితిని గమనించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సూచించగా శ్యామలను అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే మృతిచెందింది. వైద్యం వికటించడం వల్ల శ్యామల మృతిచెందని, అంతేకాకుండా సరైన సమయానికి 108 అంబులెన్స్ రాకపోవడం వల్లే శ్యామల మృతి చెందిందని, కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు ఆందోళన వ్యక్తం చేశారు. విధుల్లో ఉన్న వైద్యులపై, అంబులెన్స్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతురాలి భర్త శేఖర్‌గౌడ్ పిర్యాదుమేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. శ్యామల మృతదేహానికి స్థానిక పలుపార్టీల నాయకులతో పాటు మాజీమంత్రి చిత్తరంజన్ దాస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జేసీ చిత్తరంజన్ దాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో మాట్లాడి బాలిక కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేటట్లు చూస్తానని దాస్ అన్నారు. ఆసుపత్రి వద్ద మాజీ మంత్రి చిత్తరంజన్ విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ -మిగతా4లో..

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ

నారాయణపేటటౌన్,మార్చి19 ప్రభాతవార్త: ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకోసం భవిత సెంటర్లలో ప్రత్యేకమైన శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా ప ట్నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలు ర వసతిగృహంలో బుధవారం భారతకృత్రిమ అవ యవాల నిర్మాణసంస్థ (అలిమ్‌కో) సమగ్ర శిక్ష సం యుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఏర్పాటు చేసిన ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిత సెంటర్లలో ఇస్తున్న ప్రత్యేక శిక్షణ దివ్యాంగ విద్యార్థుల తల్లితండ్రులు ఉపయోగించుకొని వారికి జీవన నైపుణ్యాలు నేర్పించాలని అన్నారు. భవిత సెంటర్లలో వారానికి ఒకసారి ఫిజియోథెరపీ సేవలు అందిస్తారని దీనిని దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించు కోవాలని తెలిపారు. దివ్యాంగ విద్యార్థులు ఏ విషయంలో కూడా తక్కువ కాదని వారికి ప్రత్యేకమైనటువంటి నైపుణ్యాలు పుట్టుకతోనే వస్తాయని వారిలో గల సృజనాత్మకతను నైపుణ్యాలను గుర్తించి వెలికి తీస్తే వారు చాలా ప్రతిభావంతులుగా మారుతారని కలెక్టర్ చెప్పారు. అంగవైకల్యం కలిగిన ఎంతో మంది వారి వైకల్యాన్ని జయించి జీవితంలో అత్యున్నత స్థానాలలో స్థిరపడ్డారని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను ఓపికతో సహనముతో పెంచి పెద్ద చేయాలని కోరారు. ప్రభుత్వం ద్వారా వారికి వచ్చేటటువంటి ప్రోత్సాహకాలను విద్యార్థులకు అందేలా తగు చర్యలు తీసుకొని వారిని సరిగ్గా పోషించాలని సూచించారు. గత ఆగస్టు 24న నిర్వహించిన అసెస్మెంట్ క్యాంపులో నుండి 85 మంది విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన పరికరాలకు కొలతలు తీసుకుని ఎన్నో లక్షల విలువైన ఉపకరణాలను బుధవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని సీఎంఓ రాజేందర్ తెలిపారు. కాలిపర్స్,వినికిడి యంత్రములు, ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, సిపి చైర్స్, ఎంఆర్ కిట్స్ రొలేటర్స్ దివ్యాంగులకు అందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజులు మాట్లాడుతూ భవిత సెంటర్లలో చదివే విద్యార్థులకు ఎన్‌టైటిల్మెంట్స్ స్టైఫండ్ ఎస్కార్ట్ అలవెన్సు రీడర్ అలవెన్స్ ఇస్తున్నామని, భవిత సెంటర్లలో ఫిజియోథెరపీ క్యాంపు స్పీచ్ థెరపీ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సేవలను ఉపయోగించుకొని విద్యార్థులకు భవిష్యత్తులో వారి జీవన నైపుణ్యాలను పెంపొందించుటకు కృషి చేయాలన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రతి సంవత్సరం సమగ్ర శిక్ష అలింకో ఆధ్వర్యంలో అసెస్మెంట్ క్యాంపు నిర్వహించి విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైనటువంటి ఉచిత సహాయ ఉపకరణాలను పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపకరణాలను సరిగ్గా వినియోగించుకొని విద్యార్థులకు గల వైకల్యాలను జయించి వారి లోపల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి వారి జీవితంలో అత్యున్నత స్థానాలలో స్థిరపడడానికి తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, విద్యాశాఖ అధికారి నాగార్జునరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ, అలీంకో సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

విద్యార్థులకు ఉపకరణాలు అందజేస్తున్న కలెక్టర్

రాష్ట్ర బడ్జెట్‌పై భిన్నస్వరాలు

భూత్పూర్,మార్చి 19,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర పూర్తిస్థాయి 2025-26 సంవ త్సరపు బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క బుధవారం రాష్ట్ర అసెంబ్లీ లో ప్రవేశపెట్టారు.ముందెన్నడూ లేనివి ధంగా రు.3.04.965 కోట్ల అంచనా వ్య యంతో తొలిసారి సీఎం రేవంత్‌రెడ్డి నేతృ త్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌ను రూపొందించింది.దాదాపుగా రు.3.05లక్షల కోట్లతో ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలుస్తోంది.అయితే రాష్ట్ర బడ్జెట్‌పై భిన్నస్వరాలు వినవస్తున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్దపీట వేసిందని పలవురు అధికార పార్టీ కాంగ్రెస్ నేతలు పేర్కొంటుండగా,ఈ బడ్జెట్ కేవలం అంకెల గారెడిగా ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ నాయకులు పేర్కొంటున్నారు. అయితే మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో వ్యవసాయానికి మొండిచేయి చూపిందని బీజేపీ నాయకులు పేర్కొంటున్నారు.

ఇది రేవంత్ మార్క్ బడ్జెట్ :

గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పాలనతో విసిగిన ప్రజలు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని,సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధిని కాంక్షించి సీఎం రేవంత్‌రెడ్డి తనదైన మార్క్‌తో బడ్జెట్‌ను రూపొందించారని.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 2025-26వ సంత్సరపు రాష్ట్ర బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టడం హర్షింపతగ్గ అంశమని బడ్జెట్‌పై స్పందించిన భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.సంక్షేమానికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు.

కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ,
భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు

సంక్షేమానికి పెద్దపీట :

అసెంబ్లీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిర రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్దపీట వేసిందని భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

లిక్కి నవీన్‌గౌడ్ ,
భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు

కాంగ్రెస్ బడ్జెట్ అంకెల గారెడి :

రాష్ట్ర ప్రభుత్వ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన 2025-26ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను అంకెల గారెడిగా మార్చారని భూత్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ విమర్శించారు. వ్యవసా యం,పెండింగ్ ప్రాజెక్టులకు తక్కువ ప్రాధాన్యతనిచ్చారని పేర్కొన్నారు.

సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ,భూత్పూర్
బీఆర్ఎస్ అధ్యక్షుడు,మాజీ మున్సిపల్ చైర్మన్

వ్యవసాయానికి మొండి చేయి :

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 2025-26సంవత్సరపు పూర్తిస్థాయి బడ్జెట్‌లో వ్యవసాయానికి మొండి చేయి చూపారని,రైతాంగానికి ఆశాజనకంగా లేదని బీజేపీ రాష్ట్ర నాయకుడు కూచుకూళ్ల రవీందర్‌రెడ్డి అన్నారు. రు.3.5లక్షల కోట్ల బడ్జెట్‌లో వ్యవసాయానికి కేటాయించింది మాత్రం కొద్ది బడ్జెట్ మాత్రమేనని రవీందర్‌రెడ్డి తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

కూచుకూళ్ల రవీందర్‌రెడ్డి,బీజేపీ రాష్ట్ర నాయకుడు

నిరాశే మిగిల్చింది :

రాష్ట్ర బడ్జెట్ రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలకు నిరాశే మిగిల్చిందని బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకుడు మొహ్మద్ సాధిక్ ఆరోపించారు. వ్యవసాయం, సంక్షేమాన్ని పెద్దగా పట్టించుకోలేదని అనిపిస్తోందని విమర్శించారు.

మహ్మద్ సాధిక్ ,
బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు

ఎన్నికల హామీలను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర అసెంబ్లీలో 2025-26 సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీలను ఇప్పుడు చేసిన కేటాయింపులను చూస్తే పూర్తిగా ఎన్నికల హామీలను విస్మరించినట్లుగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి విమర్శించారు. ప్రాజెక్టులకు ఈ బడ్జెట్లో కేటాయింపులు తగ్గించారని దాని ద్వారా ప్రాజెక్టుల్లో పురోగతి ఉండే అవకాశం లేదని చెప్పారు. అదేవిధంగా 6 గ్యారంటీల అమలు కోసం కేటాయించిన నిధులలో ఏమాత్రం స్పష్టత - మిగతా4లో..

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

మండలానికి రెండు కోట్ల 30 లక్షల నిధులు మంజూరు

ఎంపీ డీకే అరుణకు కృతజ్ఞతలు తెలిపిన మండల బిజెపి నాయకులు

ఎంపీ డీకె అరుణకు కృతజ్ఞతలు తెలుపుతున్న బిజెపి నేతలు

కోయిలకొండ, మార్చి 19 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు వీరంపల్లి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఎంపీ డీకే అరుణ మండ లానికి రెండు కోట్ల 30 లక్షలు నిధులు మంజూరు చేయడంతో బుధవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో మండల బిజెపి నేతలు పెద్ద ఎత్తున హాజరై టపాసులు పేలుస్తూ ఎంపీ డీకే అరుణకు, భారత ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ డీకే అరుణ నిధులతో మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని మండల బిజెపి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు ఎంపీ డీకే అరుణ అధిక నిధులు తేవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి మాజీ అధ్యక్షుడు గార్లపాడు వెంకట్రామిరెడ్డి, జిల్లా బిజెపి గిరిజన మోర్చా అధ్యక్షుడు గోవిం దు నాయక్, మండల బిజెపి నాయకులు ఆనంద్ రెడ్డి, రాములు, శ్రీధర్, వింజమూర్ అనంతయ్య, బి రాములు, యాదిరెడ్డి ఇబ్రహీంనగర్ వీరేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు

శ్రీరంగాపూర్, మార్చి 19 ప్రభాతవార్త : శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద మంజూరు అయిన రూ.15 లక్షల పనులను అంబేద్కర్ కాలనీ పోచమ్మ గడ్డలో నూతన సిసి రోడ్ పనులను శ్రీరంగాపూర్ మండలం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు,ఆశ న్న కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. అంబేద్కర్ కాలనీవాసులు శ్రీహరి రాజును, ఆశన్నను శాలువలతో సన్మానం చేయడం జరిగింది. అంబేద్కర్ కాలనీవాసులు వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగారెడ్డికి ప్రత్యక్షంగా ఎస్సీ,ఎస్టీ,సబ్ ప్లాన్ కింద నిధులు మంజూరు చేయించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పోచమ్మ గడ్డ ప్రక్కన గల అమీన్‌సాబ్ ఎన్ఆర్ ఈజిఎస్ పనులకు శ్రీహరి రాజు, ఆసన్న, ఏదుట్ల శ్రీను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించడం జరి గింది. కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే.ఆశన్న, కాంగ్రెస్ నాయకులు ఏదుట్ల శ్రీను, చింతలి నాగేశేషు, సత్తి,రాము, చింతలి రమేష్ అదేవిధంగా అంబేద్కర్ కాలనీవాసులు కే.బాలస్వామి రాముడు, ధర్మరాజు, జి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ యూనియన్ బుక్ లెట్ విడుదల

ఉప్పునుంతల, మార్చి 19 ప్రభాతవార్త : స్థానిక ట్రేడ్ యూనియన్ సభ్యులు, కార్మికులు, నాయకుల సమక్షంలో ట్రేడ్ యూనియన్ బుక్ లెట్‌ను మండల సిఐటియు కార్యదర్శి చింతల నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం విడుదల ఘనంగా జరిగింది. ఈ బుక్‌లెట్‌లో కార్మిక హక్కులు, శ్రామిక చట్టాలు, ఉద్యోగ భద్రత, యూనియన్ ప్రాధాన్యత గురించి వివరంగా వివరణ ఇవ్వడం జరిగిందని సిఐటియు మండల కార్యదర్శి చింతల నాగరాజు తెలిపారు, "ఈ బుక్ లెట్ కార్మికులకు అవసరమైన సమాచారాన్ని అందించి, వారి హక్కుల పరిరక్షణకు దోహదపడుతుంది" అన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు, యూనియన్ నాయకులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను కాపాడేందుకు ఇలాంటి ప్రచురణలు ఎంతో దోహదపడుతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో హమాలి యూనియన్ సభ్యులు రాంబాబు, జహంగీర్, తిరుపతయ్య, బాలకృష్ణ, స్థానిక నేతలు, కార్మికులు పాల్గొని, బుక్ లెట్ ప్రతులను స్వీకరించారు.

శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో రాగి జావా వితరణ

రాగి జావ పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు

గద్వాల, మార్చి 19 ప్రభాతవార్త : గద్వాల పట్టణం వేదనగర్‌లో ఉన్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ నందు గత మూడు సంవత్సరము ల నుండి రాగి జావా విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ తెలిపారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత వల్ల పిల్లలకు ఎలాంటి వడదెబ్బ తగలకుండా ముందు జాగ్రత్తగాలో భాగంగా మధ్యాహ్నం విద్యార్థులకు ఒక్క గ్లాస్ రాగి జావా ఇవ్వడం జరుగుతుందన్నారు. మార్చి 15 నుండి ఏప్రిల్ 23 వరకు విద్యార్థి, విద్యార్థినులకు ప్రతిరోజు రాగిజావ ఇస్తున్నామని తెలిపారు. దాతలుగా రామకృష్ణ మఠం, గురుదత్త, పాఠశాల కమిటీ వారి సహాయ సహకారాలతో విద్యార్థినులకు, విద్యార్థులకు మా పాఠశాలలో ఉన్న అందరికీ రాగిజావ ఇస్తున్నామని పాఠశాల హెడ్మాస్టర్ జయశ్రీ తెలిపారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన బీజేపీ నాయకులు

కృష్ణ,మార్చి 19 ప్రభాతవార్త : క్రిష్ణ రైల్వేస్టేషన్‌లో కరోనా సమయం నుండి రద్దు చేయబడిన పలు రైళ్లను పునః ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఇన్స్పెక్షన్‌కు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జెనరల్ మేనేజర్ ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ కుమార్ దీక్షిత్ మెమొరాండం జారీ చేశారు. కరోనా సమయంలో కృష్ణ రైల్వే స్టేషన్లో తీసివేసిన 8 రైళ్లను ఇప్పటికే ఆపడం లేదని, నారాయణపేట జిల్లా వాసులు తిరుపతి వెళ్లాలంటే కర్ణాటకలోని రాయచూర్, యాదగిరి రైళ్లను ఎక్కి వెళ్లాల్సిన దుర్భర స్థితి ఏర్పడిందని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ దీక్షిత్ కుమార్ అన్నారు. కాచిగూడ ప్యాసింజర్ రైలు సమయాన్ని మార్పు చేయడం లేదని, సాయంత్రం నాలుగు గంటలకు కృష్ణ నుండి బయలుదేరిన రైలు రాత్రి ఒంటిగంటకు కాచిగూడలో దింపితే ఆ సమయంలో రైతులు, విద్యార్థి ప్యాసింజర్‌ల గతేంటని నిలదీశారు. దేవరకద్ర, మరికల్, మక్తల్, మాగనూర్, కృష్ణ ప్రజలు ఈ రైళ్ల స్టాప్ నిలిపివేత వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని, అలాగే చిరు వ్యాపారస్తుల వ్యాపారాలు జరగక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సాయంత్రం నాలుగు గంటలకు మొదలయ్యే ప్యాసింజర్ రైలు సమయాన్ని ఉదయం 10 గంటలకు మారుస్తామని హామీ ఇచ్చారు.

అభివృద్ధి పథంలో గ్రామీణ ప్రాంతాలు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జి.రవీందర్

కోయిలకొండ,మార్చి 19 ప్రభాతవార్త : నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి ఆశీస్సులతో కోయిలకొండ మండలంలోని గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.రవీందర్ ముదిరాజ్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ. 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఆయన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెరికివీడు సత్యపాల్ రెడ్డి, రవి నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూరుగుపల్లి గ్రామ స్టేజి నుంచి ఊర్లోకి వెళ్లడానికి ఎంతో ఇబ్బందిగా ఉండేదని నేడు సీసీ రోడ్డు నిర్మాణం ఏర్పాటుతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయి అన్నారు. బూరుగుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వార్డులలో సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సత్తయ్య. బాలకృష్ణయ్య గౌడ్, వెంకటయ్య, నరేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నరసింహులు, సాయిలు, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అదనపు ఉపాధ్యాయుల కోసం ఆర్థిక సాయం

ఉపాధ్యాయులకు నగదును అందజేస్తున్న రాముడు

అయిజ,మార్చి19 ప్రభాతవార్త : మండల పరిధిలో సంకపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు అదనపు ఉపాధ్యా యులను నియమించుకోవాలని బుధవారం పాఠశాల ఉపాధ్యాయులకు మాజీ సింగల్ విండో అధ్యక్షుడు రాముడు 60 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు గ్రామంలో విలువైన విద్యను అందించేందుకు పాఠశాలలో అదనంగా విద్యా వాలంటీర్లను నియమించుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. వారి తగిన గౌరవ వేతనం తన వంతు సాయం చేస్తానని వారి ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అదనంగా విద్యా వాలంటీర్లను నియమించుకోవడం కోసం ప్రధానోపాధ్యాయుడు విజయ చేతికి ఇతర ఉపాధ్యాయుల సమక్షంలో నగదును అందజేశారు. ఉదారంగా మానవీయ కోణంలో విద్యకు ఆర్థిక సాయం చేసిన ఆయనను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్ సరస్వతి, మల్లేష్, గోపాల్, ఆనందరెడ్డి ,పెద్ద ఈరన్న, కుమ్మరి జయన్న ,అన్నమయ్య ,ఈశ్వర్ ,జగదీశ్ గౌడ్, తిమ్మారెడ్డి స్కూల్ సిబ్బంది పాలుగొన్నారు.

పోలీస్ అధికారులు, సిబ్బంది బాధ్యతగా పని చేయాలి

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

హాజరైన పోలీస్ సిబ్బంది

నారాయణపేట టౌన్, మార్చి 19 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజల భద్రతపై భరోసా కల్పిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. బుధవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించి పెండింగ్ లో కేసులు లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పిడిఎస్ రైస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రిపీటెడ్‌గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్‌ను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎస్పీ లింగయ్య, సిఐలు శివ శంకర్, రాజేందర్ రెడ్డి, రామ్‌లాల్, సైదులు, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాజు, విజయ్, రమేష్, రాము, భాగ్యలక్ష్మిరెడ్డి, నవీద్, కృష్ణం రాజు, సునిత తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి : సీఐటీయూ డిమాండ్

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్నా ఆశా కార్యకర్తలు

గద్వాల,మార్చి19 ప్రభాతవార్త: ఆశా వర్కర్లకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ వెంకటస్వామి, వివి నరసింహ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఉదయం 6 గంటలకే ఆశా కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయం ముందు చేరుకొని తమ ధర్నాను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆశా వర్కర్లకు 18 వేల రూపాయల వేతనం చెల్లిస్తానని హామీ ఇచ్చిందని అన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన ఇప్పటివరకు ఆశాలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న ఆశాలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. నేటి ధర్నా కార్యక్రమానికి రాకుండా ఆశా కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు చేశారన్నారు. కార్మిక వర్గంపై గత ప్రభుత్వం అనుసరించిన నిరంకుశ విధానాలే, బీఆర్ఎస్ పార్టీ పతనానికి కారణమయ్యాయని, కాంగ్రెస్ పార్టీ ఆ విధంగా వ్యవహరించవద్దని హితవు పలికారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే ఆశా వర్కర్లకు 18000 ఫిక్స్డ్ వేతనాన్ని నిర్ణయించి పిఎఫ్, ఈయస్ఐ, సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పద్మ సునీత లు మాట్లాడుతూ ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తిచేసిన ఆశాలకు ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. వెయిటేజ్ మార్కులు నిర్ణయించి వెంటనే అమలు చేయాలన్నారు. ఏఎన్సి, పిఎన్ సి తదితర టార్గెట్లను విధించి తమను ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి ఇస్తున్న పారితోషకాలలో సగం పెన్షన్ గా నిర్ణయించి అమలు చేయాలని కోరారు. తదితర న్యాయబద్ధమైన డిమాండ్ల గురించి పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను భర్తీ చేసి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఆశా వర్కర్లకు కూడా పని భారాన్ని తగ్గించినట్లు అవుతుందని అన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ నర్సింగరావ్ కి అందజేశారు. ఈ నెల 21 న పీహెచ్‌సి ల ముందు జరిగే ధర్నాలకు 24 న జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఆశాలు అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వ మెడలు వంచి ఫిక్స్డ్ వేతనం సహా ఇతర హామీలు సాధించుకునే వరకు దీర్ఘ కాలంలో పోరాడతామన్నారు. భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కాంతమ్మ ,పద్మ ,నాగ ,ప్రమీల, రేణుక ,సునీత, అభేద ,శ్వేత ,జయలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తున్న వైద్యాధికారిణి

ఉప్పునుంతల మార్చి 19 ప్రభాతవార్త : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలు ఎండకు కష్టపడి పనిచేస్తున్న దృష్ట్యా, ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో కూలీల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఓఆర్ఎస్ (ఒరల్ రిహైడ్రేషన్ సాల్ట్) ప్యాకెట్లను స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా. స్వప్నచే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక మండల అభివృద్ధి అధికారి మోహన్‌లాల్, ఈజీఎస్ ఏపిఎం సుదర్శన్ గౌడ్, వైద్యశాఖ వారు సంయుక్తంగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో కూలీలు నీరసం, తలనొప్పి, డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉందని, వాటిని నివారించేందుకు, కూలీలు పని చేసే ప్రదేశంలోనే ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడంతో పాటు, తగినంత నీరు తాగాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా డా. స్వప్న మాట్లాడుతూ, "తీవ్రమైన వేడికి లోనవుతున్న కూలీలు నీరు ఎక్కువగా తీసుకోవాలని, అదనంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను వినియోగించడం వల్ల శరీరంలో లవణాల లోటును తక్షణమే భర్తీ చేసుకోవచ్చని తెలిపారు. కూలీలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, ఎండలో పనిచేస్తున్నప్పుడు నీరసం అనిపించడం సహజం. కానీ ఇప్పుడు ఓఆర్ఎస్ లభించడం వల్ల కాస్త ఉపశమనం కలుగుతోందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య ఉపాధి హామీ కూలీల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మోహన్‌లాల్‌తో పాటు ఈజీఎస్ ఎపిఓ సుదర్శన్ గౌడ్, వైద్యాధికారి ణి డా. స్వప్న, సూపర్ వైజర్ ప్రభావతి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కరాటే పోటల్లో జ్యోతిరావు భాయ్ పూలే బాలికల విజయం

పతకాలు సాధించిన విజేతలతో ప్రిన్సిపాల్ యామిని

ఉప్పునుంతల,మార్చి19 ప్రభాతవార్త: జాతీయస్థాయి జి ఆర్ మెమోరియల్ ఛాంపియన్ షిప్ కరాటే పోటీల్లో జ్యోతిరావు పూలే బాలికలు అద్భుత ప్రదర్శన కనబరిచి బంగారు పతకాలు సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ యామిని తెలిపారు. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన జాతీయ కరాటే పోటీలలో తమ అసాధారణ ప్రతిభను ప్రదర్శించిన జ్యోతిరావు పూలే బాలికలు ప్రత్యర్థులపై విజయం సాధించి పతకాలను సాధించినట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు. ప్రత్యేకంగా 8వ తరగతికి చెందిన ఎస్.బిందు, డి.లావణ్య కరాటేలో అత్యుత్తమ కౌశలాన్ని ప్రదర్శించి బంగారు పతకాలను కైవసం చేసుకున్నట్లు వివరించారు. అదేవిధంగా 8వతరగతి విద్యార్థినిలు సి.రాణి,ఎస్.శివాని, ఎస్.నందిని, టి.నాగ వైష్ణవి కరాటే నైపుణ్యాలను ఉత్తమంగా ప్రదర్శించి బంగారు పతకాలను సాధించినట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు.7వ తరగతికి చెందిన విద్యార్థులు జి.శశికళ,టి. హరీషా, ఎ.జోష్ణ, కే .శ్వేత కరాటే స్కిల్స్‌లో ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను సాధించినట్లు ప్రిన్సిపల్ యామిని వివరించారు. ఈ విజయంపై జ్యోతిరావుపూలే విద్యాలయయజమాన్యం,కోచ్‌లు, తల్లిదండ్రులు ప్రత్యేకంగా వారిని అభినందించారు.విజేతలను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ అద్భుతమైన ప్రదర్శన భారత దేశ క్రీడారంగంలో మహిళా క్రీడాకారిణుల ప్రభావాన్ని మరింత పెంచిందని క్రీడా నిపుణులు పేర్కొన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల ప్రిన్సిపాల్ యామినితో పాటు ఉపాధ్యాయురాలు, కోచ్‌లు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

వినతి పత్రం సమర్పిస్తున్న స్వీపర్లు

శ్రీరంగాపూర్,మార్చి19 ప్రభాతవార్త: శ్రీరంగాపూర్, పెబ్బేరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి స్వీపర్లు తమ యొక్క సమస్యలను ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో తమ యొక్క సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే విధంగా శాసన మండలిలో, అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావును కలిసి తమ యొక్క సమస్యలను వివరించడం జరిగింది. అదేవిధంగా కోదండరాం, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను కలవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు నెలకు రూ.5200 అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారు.చట్ట ప్రకారం నెలకు రూ.26 వేలు కనీస వేతనం ఇచ్చి పర్మినెంట్ చేయాలని తెలపడం జరిగింది. అయితే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 6000 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి గతంలో 2016 అక్టోబర్ 17న తీసుకొచ్చిన జీ.వో. నెం. 180 ప్రకారం 25111993 నాటికి ముందు అనుమతి పత్రాలు ఉన్న స్వీపర్లకు రూ.5200 తర్వాత వారికి రూ.1623 విభజించి రెండు రకాల జీతాలు ఇచ్చేవారు. ఈ చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగించడం ఇబ్బందికరంగా ఉందని ఎన్నో పోరాటాల తర్వాత జనవరి 2025 నుంచి అందరికీ సమానంగా రూ.5200లు ఇవ్వడం జరుగుతుంది. గతం నుంచి పని చేస్తూ ఎంతో మంది స్వీపర్లు చనిపోవడం జరిగింది. కానీ వారి స్థానాల్లో వారి కుటుంబ సభ్యులే జీతభత్యాలు లేకుండా వెట్టిచాకిరి చేస్తున్నారు. వారికి నియామక పత్రాలు ఇచ్చి విధుల్లోకి చేర్చుకొని జీతం ఇవ్వాలని తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు కే.మాసన్న వనపర్తి జిల్లా అధ్యక్షులు ఖాజా పాషా ప్రధాన కార్యదర్శి రసీదు , శ్రీరంగాపూర్,పెబ్బేరు మండల స్వీపర్లందరూ పాల్గొనడం జరిగింది.

జాతీయస్థాయి ఖోఖో జట్టుకు ఎంపిక

జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖోఖో జట్టుకు ఎంపికైన శిల్ప

ఆత్మకూరు,మార్చి 19 ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని వెటర్నరీ హాస్పిటల్లో పనిచేస్తున్న బి.శిల్ప జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖోఖో జట్టు కు ఎంపికైనట్లుగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మిరాజ్ అహ్మద్ రమేష్ కుమార్ తదిత రులు తెలిపారు. గత నెలలో హైదరాబాదులోని జింఖానా గ్రౌండ్స్ లో రాష్ట్రస్థాయి కోకో జట్టులో విశేష ప్రతిభ కనబరిచి ఈ నెల 21, 22వ తేదీలలో దేశ రాజధాని ఢిల్లీ లో జరగనున్న జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ ఖోఖో జట్టుకు ఎంపిక కావడం విశే షం క్రీడల్లో చిన్నప్పటి నుండి విశేష ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావడం పట్ల ఆత్మకూర్ పశువుల ఆసుపత్రి వైద్యులు మిరాజ్ అహ్మద్ రమేష్ కుమార్, నిర్మల తదితరులు జాతీయస్థాయి ఖోఖో జట్టుకు ఎంపికైన బీసీలు ప్రత్యేకంగా సన్మానించారు. అంతేకాకుండా ఆత్మకూర్ పశువుల ఆసుపత్రిలో పనిచేస్తున్న బి.శిల్ప జాతీయ స్థాయి జట్టు ఎంపిక కావడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.

అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యత

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జి.రవి

కోయిలకొండ, మార్చి 19 ప్రభాతవార్త : అన్ని వర్గాల ప్రజానీకానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమ ప్రాధాన్యత కల్పిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.రవీందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కోయిలకొండలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నేతలు కోయిలకొండ చౌరస్తాలో భారీ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ నేతలైన జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కర్గే, సోనియా గాంధీ, ర

ఆత్మకూరులో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలి

ఆత్మకూరులో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలంటూ వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఆత్మకూరు, మార్చి 19 ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలో క్రీడాలో అభివృద్ధి చెందాలంటే తక్షణమే ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని మఖ్తల్ నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు తులసిరాజు యాదవ్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. మఖ్తల్ శాసనసభ్యుడు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఆత్మకూరుతో పాటుగా మండలంలోని వివిధ గ్రామాలలో క్రీడల అభివృద్ధి కోసం తక్షణమే చర్యలు చేపట్టాలంటే ఎమ్మెల్యే ఒక విజ్ఞప్తి చేయగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిని కలిసి యుద్ధ ప్రాతిపదికన ఆత్మకూరు మండల కేంద్రంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేసి క్రీడల అభివృద్ధి కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని వినతిపత్రం సమర్పించినట్లుగా తులసి రాజు యాదవ్ ప్రభాతవార్తకు వివరించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆత్మకూరు పట్టణంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలంటూ చేస్తున్న ప్రయత్నాలకు ఎమ్మెల్యే అండదండలు అందించి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ద్వారా క్రీడాల అభివృద్ధి కోసం చర్యలు వేగవంతం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎంపిడిఓకు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి

మూసాపేట్, మార్చి 19 ప్రభాతవార్త: మూసాపేట మండల ఉపాధి హామీ ఫీల్ అసిస్టెంట్లు తమ సమస్యలపై ఎంపిడిఓ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఏర్పాటు ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ అధ్యక్షులు యాదయ్య గౌడ్ మాట్లాడుతూ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు 3 నెలలుగా వేతనాలు రాక కుటుంబాలను పో షించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న పట్టించుకోని ప్రభుత్వాలు ఇప్పటికైనా మమ్మల్ని ఆదరించి అసెంబ్లీలో చర్చించి ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు మేనిపేస్టోలో పెట్టిన విధంగా పే స్కేల్ మా జీతాలు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గుర్తించి ప్రతినెలా ఒకటో తారీకు నాడు వేతనాలు వచ్చేవిధంగా చూడాలని ఎంపిడిఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూసాపేట్ మండల ఫీల్డ్ అసిస్టెంట్లు ఎం.చంద్రశేఖర్ గౌడ్, రామకృష్ణ, శ్రీలత, వెంకటేశ్వరమ్మ ,కృష్ణ, మన్యమయ్య, పులేందర్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ నివారణ, అక్షరాస్యతపై కళా రూపంలో అవగాహన

అవగాహన కల్పిస్తున్న కళాబృందం

నారాయణపేటటౌన్, మార్చి 19 ప్రభాతవార్త: వడదెబ్బ నివారణ, అక్షరాస్యతపై కళా రూపంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఆదేశాల మేరకు బుధవారం డిపిఆర్ఓ రషీద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా కారులు జిల్లా పరిధిలోని దామరగిద్ద మండలంలోని ముస్తాపెట్, తిరుమలాపూర్ గ్రామాల్లో వడదెబ్బ నివారణకై మరియు అక్షరాస్యతపై ప్రజలకు కళారూపాల ద్వారా అవగాహన కల్పించారు. కళాకారులు పల్లె జానపదాలు ద్వారా వడదెబ్బ వల్ల మెదడుకు వాపు వస్తుందని కిడ్నీలు ఊపిరితిత్తులు కాలేయం వాడిపోతుందని తద్వారా గుండెకు రక్తం సరఫరా కాక మూర్ఛ వచ్చి పడిపోతారని తద్వారా అవయవాలు ఆడక నిరసించిపోతారని అందుకోసం ప్రతి ఒక్కరూ నిమ్మరసం, మజ్జిగ ,పండ్ల రసాలు ,కొబ్బరి నీళ్లు గంట గంటకు మంచినీళ్లు దాహమేయక పోయిన తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కోఆర్డినేటర్ తిరుపతినాయక్, తెలంగాణ సాంస్కృతికసారథి కళాకారులు రవిశంకర్, కిరణ్, ఎర్ర నరసింహ,ఎర్ర బాలయ్య, చల్లాలక్ష్మి, అరుణ, రాధా, జ్యోతి, సుగుణ, జమీర్, హజార్ తదితరులు ఉన్నారు.

పేద ప్రజలకు ఉపయోగం లేని బడ్జెట్

● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు హన్మంత్ నాయుడు

గద్వాల, మార్చి 19 ప్రభాతవార్త: ఈ బడ్జెట్లో తెలంగాణ ప్రజలకు దక్కేది గుండు సున్న, ప్రతి రంగానికి ప్రతి వర్గానికి వెన్నుపోటు, 6గ్యారంటీలతో పాటు ఎన్నికల హామీలకు మంగళం పాడారని బీఆర్ఎస్ నాయకుడు, సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు హన్మంత్ నాయుడు బుధవారం లోకల్ యాప్ ప్రతినిధి కి తెలిపారు. ఆటో డ్రైవర్ నుంచి మొదలుకొని అన్నదాత దాకా అందరికీ మోసమే అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. మహిళలు, వృద్ధులకు ఇచ్చిన హామీల పైన బడ్జెట్‌లో ప్రస్తావించలేదు.తుల బంగారం దిక్కు లేదున్నారు, చేనేతకు మా హయంలో 1200 కోట్ల రూపాయిలు కేటాయిస్తే, ఇవ్వాల చేనేత కార్మికులకు 300 కోట్లు కేటాయిస్తూ పరిమితం చేశారు. ఆటో కార్మికుల గురించి ప్రస్తావనే లేదు, యాదవ సోదరుల ప్రస్తావన బడ్జెట్ లో లేదు, వైన్స్‌షాపులో 25 శాతం రిజర్వేషన్ గౌడన్నలకు ఇస్తామనీ హామీ ఇచ్చారు. అది ప్రస్తావన లేదు, దళిత సోదరులను మోసం చేశారు. నిరుద్యోగులకు ఒక్క హామీ ఇవ్వలేదు, ఉద్యోగాలు ఇచ్చింది కెసిఆర్ ,కాగితాలు ఇచ్చింది ఈ సన్యాసి ప్రభుత్వం. నిరుద్యోగ భృతి గురించి ఒక్క మాట లేదు, విద్యా భరోసా గురించి ప్రస్తావన లేదు, గురుకుల పాఠశాలలో పిల్లల చనిపోతే పట్టించుకోలేదు, హైదరాబాద్ మహా నగరం పెండింగ్ నగరంగా మారిపోయింది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పేక మేడలా కుప్ప కూల్చారు. ట్రిలియన్ డాలర్ లో ఎన్ని సున్నాలు ఉంటాయో తెలియని దరిద్రపు ప్రభుత్వం అన్నారు.

వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ఆత్మకూరు, మార్చి 19 ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో బుధవారం సాయంత్రం ఆత్మకూరు ఎస్సై నరేందర్ ఆధ్వర్యంలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేంద్ర మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆటోలలో పరిమితికి మించి ప్రయాణాలు కొనసాగిస్తే ఆటో యజమానులపై కాకుండా వినియోగదారులపైకూడా చర్యలుతీసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. అంతే కాకుండా మైనర్లకువాహనాలు ఇచ్చినపక్షంలో తల్లిదండ్రులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎస్ఐ హెచ్చరించారు. ప్రతినిత్యం ఆత్మకూరు నుంచి సుదూర ప్రాంతాలకు ప్రభుత్వ వాహనాల్లో కాకుండా ప్రైవేట్ వాహనాలలో ప్రయాణిస్తున్న వాహనదారులు తగు జాగ్రత్తలు పాటించి పోలీసు శాఖకు సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బాలరాజు, శ్రీనివాసులు తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ అందజేత

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందిస్తున్న దృశ్యం

చిన్నంబావి, మార్చి 19 ప్రభాతవార్త: మండల పరిధిలోని అయ్యవారిపల్లి జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థి, విద్యార్థినిలకు పరీక్షల సామాగ్రి ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్ను, పెన్సిల్, స్కేల్, ఎరేజర్ వంటి ఎగ్జామ్ కిట్టును తన సొంత ఖర్చులతో శివసాయి కమ్యూనికేషన్ యజమాని పరశురాం యాదవ్ అందించడం జరిగింది. పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి, విద్యార్థినిలు ఎవరైనా ఈ పబ్లిక్ పరీక్షలో 10/10 లేదా 9.9 మార్క్స్ పర్సంటేజ్ ర్యాంకు సాధించిన ఎవరికైనా, ఎంతమందికైనా రూ. 3 వేలను బహుమతిగా అందిస్తానని తెలియజేశారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలని అందరికీ ఆల్ ద బెస్ట్ తెలియజేయడం జరిగింది. తాను చేసిన ఈ సహాయన్ని ప్రోత్సహిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయాలని కోరుకుంటూ జుర్రు పరుశురాం యాదవ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిన్నంబావి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్,యూత్ ఉపాధ్యక్షుడు విభిషణ్ యాదవ్, వై.స్వామి, శంకర్‌యాదవ్, ప్రణవ్,శివ, యుగేందర్, అంజి, దేవేందర్, లోకేష్, టోని తదితరులు పాల్గొన్నారు

జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయురాలు

మాగనూరు, మార్చి 19 ప్రభాతవార్త: ఆల్ ఇండియా సివిల్ సర్వీసులో జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు మాగనూరు మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయురాలు బి.దీప ఎంపికైనట్లు నారాయణపేట జిల్లా డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జనవరి 23 24 తేదీలలో సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్లో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ మహిళా రాష్ట్ర స్థాయి కోకో పోటీలలో పాల్గొని క్రీడా ప్రతిభను క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ఈనెల 21 నుండి 24 వరకు న్యూఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి ఖోఖో పోటీలలో పాల్గొనున్నారు. మక్తల్ మండల కేంద్రంలోని (జిపి) ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన మాగనూరు మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయురాలు బి.దీపను నారాయణపేట జిల్లా క్రీడల అధికారి డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాగనూరు,మక్తల్ మండల ఎంఈఓలు ఉపాధ్యాయులు బృందం అభినందించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సీఐటీయూ నాయకుల డిమాండ్

వినతి పత్రం సమర్పిస్తున్న ఆశాలు

నారాయణపేట టౌన్, మార్చి 19 ప్రభాతవార్త: ఆశా వర్కర్లకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం 18 వేలును అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీ వెంకట్రామిరెడ్డి, బాల్‌రామ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆశా వర్కర్లకు రూ.18 వేల వేతనం చెల్లిస్తానని హామీ ఇచ్చిందని అన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన ఇప్పటివరకు ఆశాలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న ఆశాలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. కార్మిక వర్గంపై గత ప్రభుత్వం అనుసరించిన నిరంకుశ విధానాలే, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోందని అన్నారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే ఆశా వర్కర్లకు 18000 ఫిక్స్డ్ వేతనాన్ని నిర్ణయించి పిఎఫ్ ఈయస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలమణి, గౌరమ్మ మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఆశా వర్కర్లకు కూడా పని భారాన్ని తగ్గించినట్లు అవుతుందని అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ అందజేశారు. ప్రభుత్వం నేటి అసెంబ్లీలో ఆశ సమస్యలు పరిష్కరించని యెడల ఈనెల 21 న పీహెచ్సి ల ముందు జరిగే ధర్నాలకు 24న జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఆశాలు అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వ మెడలు వంచి ఫిక్స్డ్ వేతనం సహా ఇతర హామీలు సాధించుకునే వరకు దీర్ఘకాలం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ నాయకులు మమత, శ్రీదేవి, పార్వతి అనురాధ రాధిక, విజయలక్ష్మి, నాగమణి, శశికళ, అనురాధ, ధర్మోని జ్యోతి, జొన్నల జ్యోతి, రాధిక పాల్గొన్నారు.

బీసీ రాజ్యాధికారానికి ఇది తొలిమెట్టు

అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడం హర్షనీయం : ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె. నరహరి

మాట్లాడుతున్న ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె. నరహరి

ధన్వాడ, మార్చి 19 ప్రభాతవార్త: బీసీలకు విద్య, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాహుల్ గాంధీ చేసిన కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అసెంబ్లీలో చట్టబద్ధం చేస్తూ తీర్మానం చేయడాన్ని స్వాగతిస్తున్నామని ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె. నరహరి తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మిత్రులు మండల కేంద్రంలో వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మీడియా సమావేశంలో తెలంగాణ ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె. నరహరి ముదిరాజ్ మాట్లాతూ..బీసీ కులగణన, బీసీలకు రావాల్సిన ప్రయోజనాలపై 1950లో వేసిన కాకా కాలేల్కర్ కమిషన్ మొదలుకొని బీపీ మండల్ కమిషన్ వరకు బీసీలకు చట్ట సభల్లో రాజకీయ రిజర్వేషన్ల వాటాను తేల్చాలని సిఫార్సు చేసిన ప్పటికీ ఏ ప్రభుత్వము ముందుకు రాకపోవడం శోచనీయమన్నారు. రాజ్యాధికారం కోసం ఎన్నో వేదికల ద్వారా బీసీలు నిర్విరామంగా పోరాటాలు చేస్తూనే వస్తున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి నిర్ణయించుకొని, అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడం హర్షనీయమన్నారు. బీసీలు రాజ్యాధికారానికి చేరువ కావడానికి ఈ నిర్ణయం మొదటి మెట్టులా భావించాలన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం చేసి తదుపరి కార్యాచరణ కోసం కేంద్రానికి పంపి బీసీ బిల్లుకు చట్టబద్ధత రావాలంటే బిల్లును షెడ్యూల్ 9లో చేర్చాలి, ఆర్టికల్ 31(సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోద ముద్ర వేస్తేనే బిల్లు షెడ్యూల్ 9లో చేరి చట్టబద్ధత వస్తుందని ఆ దిశవైపుగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని పక్షాలను కలుపుకొని పోయి కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తుంది. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ జట్రం లక్ష్మయ్య గౌడ్, గాజుల శివకుమార్, సుధాకర్ రెడ్డి, జెసిబి రాజు, సత్తిరెడ్డి, చిట్టెం రాఘవేందర్ రెడ్డి,కెంచ నరేందర్, రెహమాన్ ఖాన్, నీరెడ్డి రామచంద్రయ్య, నీరటి లక్ష్మయ్య, కెంచ రఘువీర్, గోపిరాజేష్‌గౌడ్,యూసఫ్,జలీల్‌పాషా,ఆనంద్‌గౌడ్, పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభల పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

అమరచింత, మార్చి 19 ప్రభాతవార్త: భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం టియుసిఐ జిల్లా కార్యదర్శి, సి.రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభల పోస్టరును విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకొని మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు లేబర్ అధికారులు పరిష్కరించడం లేదని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికులు అనేకమార్లు లేబర్ కార్యాలయంకి వెళ్లిన అధికారులు సైటు పేరుతో కాలయాపన చేస్తున్నారని ఇప్పటికైనా అధికారులు పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు. అలాగే భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షలు ఇవ్వాలని అలాగే సహజ మరణానికి ఐదు లక్షల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికులు 60 సంవత్సరాలు ఉన్న వారికి ప్రభుత్వం 5000 పెన్షన్ ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే ఈ నెల 25న జరిగే ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక మహాసభలకు కార్మికులు వేలాదిగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జిలాని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి, కే రాజన్న, సామేలు, కురుమన్న, మసలమని, సత్యనారాయణ, ప్రేమ రత్నం, పాష పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే జాబితాపై సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ మోహన్ లాల్

ఉప్పునుంతల, మార్చి 19 ప్రభాతవార్త: ప్రతి గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే జాబితాను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీఓ మోహన్‌లాల్ సూచించారు.బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఈజీఎస్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 75 శాతం కూలీలు ఉపాధి పనులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిపిడిపి యాక్షన్ ప్లాన్, సోషల్ ఆడిట్‌లోతీసుకున్న చర్యలు, ప్రతి గ్రామ పంచాయతీలలో ఇందిర మహిళ సర్వే తుది జాబితా పూర్తి చేయాలని ఎంపీడీఓ మోహన్‌లాల్ సూచించారు. గ్రామాలలో డీసీబీ గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటి ట్యాక్స్‌లను ఈనెల 31 వరకు వంద శాతం వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సమీక్ష సమావేశంలో ఎంపిడిఓ మోహన్ లాల్‌తో పాటువైద్యాధికారిణి డా. స్వప్న, ఈజీఎస్ ఎపిఓ సుదర్శన్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మెట్లు తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాల కోసం రిలే నిరాహార దీక్ష

కొల్లాపూర్, మార్చి19 ప్రభాతవార్త: పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న ఇళ్ల స్థలాల భూమికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. సిపిఎం నాయకులు హనుమంతు ఆధ్వర్యంలో మూడవరోజు రిలే నిరాహార దీక్ష కొనసాగింది. దీక్షలను ఉద్దేశించి హనుమంతు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత 20 సంవత్సరాల క్రితం మంకాలమ్మమిట్టలో ఉన్న13 ఎకరాల 39 గంటల భూమిని పేదలకు పంచాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పాలకులు మారిన పేదలకు మాత్రం ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెంట్లవెల్లి మండల కేంద్రంలో అనేక మంది పేదలు ఇళ్ల స్థలాలు లేకఇల్లు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ జీవనం కొనసాగిస్తూచాలా దుర్మరంగా జీవనం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం స్పందించి అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయనడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు డిఈశ్వర్, తిమ్మస్వామి, ఎల్లగౌడ్, శ్రీనివాస్, గోపాల్, వెంకటస్వామి, గోవిందమ్మ, లక్ష్మి, ఖాదర్ బి, బాలస్వామి, గుండమ్మ, అనంతమ్మ, శ్రీరాములు, నాగమ్మ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంటవెల్లి మండలంలో రిలే దీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అన్ని రంగాల అభివృద్ధికి శ్రీకారం

పెబ్బేరు, మార్చి 19 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్రబడ్జెట్ అనేక రంగాలకు చేతి వృత్తులకు పరిశ్రమలకు ఎంతో మేలు జరుగుతుందని పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. 24.439 కోట్లు వ్యవసాయ రంగానికి 23.373 కోట్ల రూపాయలు నీటిపారుదల రైతు భరోసా కు 18 వేల కోట్ల ద్వారా వ్యవసాయ రంగం అభివృద్ధితో పాటు సాగు విస్తరణ పెరుగుతుందని వివిధ రంగాలకు కేటాయించిన నిధులలో ఆ రంగాలు మరి ఎంతో అభివృద్ధి చెందుతాయని పేద మధ్యతరగతి ప్రజలకు ఈ బడ్జెట్ ఎంతో మేలు చేకూరుతుందని ఒక ప్రకటనలో తెలియజేశారు.

చోరీ కేసులో నలుగురు అరెస్ట్

పెబ్బేరు, మార్చి 19 ప్రభాతవార్త: పెబ్బేర్ పోలీస్ స్టేషన్ ఈ నెల 15న గోవింద్ బుధాజి షిండే మహారాష్ట్ర కు చెందిన కాంట్రాక్టర్ తోమాలపల్లి వద్ద బస్టాండ్ సమీపంలో కర్నూల్ వైపు రెండు పిఎల్బి డాక్టు కాయిల్ బెండలు, రంగాపురం వద్ద మూడు డాక్ట కాయిలు దింపారు.16వ తేదీన ఉదయం 8గంటలకు తోమాలపల్లి వద్ద ఉంచిన పిఎల్‌బి డాక్ట్ కాయిల్ బండలు కనిపిం చడం లేదు. దాని విలువ సుమారు 2 లక్షల 50 వేలు ఉంటుం దని వెంటనే పెబ్బేరు పోలీస్ స్టేషన్ కేసు పెట్టారు. కేసు నమోదు చేసుకొని విచారించిన పెబ్బేరు పోలీసులు. వెంటనే కేసు వేగంగా నిందితులను పట్టుకున్నారు. 19వ తేదీన నలుగురు దొంగలను, ప్లాస్టిక్ పైపులు, అశోక్ లేలాండ్ వెహికల్ నెంబర్ టిజి 07 యు 2571 వాహనం ను స్వాధీనం చేసుకుని నేరస్తులను రిమండ్ నిమిత్తం కోర్టుకుపంపారు. నేరస్తులు ఏ1గా మనపాడు సుంకన్న, ఎ2గా శివ ,ఏ3 ఎరుకలి శివ కుమార్,ఏ ఎరుకలి పరుశురాం నిందితులను వాహనం, ప్లాస్టిక్ పైపులు స్వాధీనం చేసుకొని కోటికి పంపమని పెబ్బేర్ ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలియజేశారు.

కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటా...

- సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్

వెల్దండ, మార్చి 19 ప్రభాతవార్త: ఆపదలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాదేపల్లి అరుణ్ తండ్రి బాదేపల్లి నిరంజన్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ బుధవారం కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి వెళ్లి పరమార్శించి బాధితుడు బాదేపల్లి నిరంజన్‌కు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన మారేపల్లి అలివేల అనారోగ్యంతో ఉండడంతో వైద్య ఖర్చులకు గాను రూ.5000లను అందజేశారు. ఈ సందర్భంగా మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పేద ప్రజలకు అన్ని విధాలకు అండగా ఉంటానని, బాధితులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతిరెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

మద్దూర్, మార్చి 19 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని డా. టిప్పు హాస్పిటల్ ఆధ్వర్యంలో నిరుపేదలకు రంజాన్ తోఫా (రేషన్ సరుకులు) పంపిణీ చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని దాదాపు 30 మందికి నిరుపేద, వితంతు మహిళలకు రేషన్ సరుకులను డా.టిప్పుచేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమం భవిష్యత్తులో కొనసాగుతుందని తెలిపారు. రంజాన్ మాసంలో రేషన్ సరుకులు వితరణ చేయడంఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ వాసులు జబ్బార్, ఆఫ్సర్, నిరుపేద ముస్లిం మహిళలు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీచుపల్లి

కెఎల్ఐ కాలువ సాగునీరు

■ ఎండిపోతున్న పంటలు ■ యాసంగి పంట రైతుల చేతులకు అందడం ప్రశ్నార్థకమే

ఉప్పునుంతల, మార్చి 19 ప్రభాతవార్త : మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నుంచి కాలువ ద్వారా అందే సాగునీరు గత వారం రోజుల నుంచి నిలిచిపోవడంతో రైతుల పాలిట శాపంగా మారింది. వర్షాకాలంలో ఆశించినంత పంటలు దిగుబడి రాకపోవడంతో, నిరాశ గురైన రైతాంగం కెఎల్ఐ ద్వారా వచ్చే సాగునీరుతో యాసంగి పంట రైతులు సాగు చేసుకున్నారు. చివరి దశకు వచ్చే సమయంలో కాలువల ద్వారా సాగు నీరు నిలిచిపోవడంతో మొక్క జొన్న పంట ఎండిపోయి రైతులు ఎంతో ఆందోళన గురవుతున్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల కు మర్రిపల్లి నుంచి గట్టుకాడిపల్లి వరకు వచ్చే కాలువ ద్వారా వచ్చే సాగు నీరు నిలిచి పోయింది. అదే విధంగా అచ్చంపేట మండలం పుల్జాల గ్రామం నుంచి వచ్చే మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద కాలువల ద్వారా వచ్చే సాగు నీరు ఆపివేయడంతో మండలంలోని తాడూరు, తిప్పాపూర్, కంసాని పల్లి తండా, కంసాని పల్లి, కొరటికల్, వెల్కూరు తదితర గ్రామాలకు వ్యవసాయ సాగుకు అందేనీరు నిలిచిపోవడంతో రైతులు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వర్షాలు అధికంగా ఉండడంతో సరైన దిగుబడి రాక రైతులు యాసంగిలో అరుతడి పంటలైన మొక్క జొన్న పంటను అధిక మొత్తంలో సాగు చేసుకున్నారు. కానీ నీటిపారుల శాఖ అధికారుల నిర్లక్ష్యంతో కాలువల ద్వారా అందించే సాగు నీరును నిలిపివేయడంతో పంట చేతికి వచ్చే సమయంలో ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే మహాత్మ గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద అందించే సాగునీరు వెంటనే విడుదల చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. వెంటనే కాలువల ద్వారా నీటిని అందించాలి మహాత్మ గాంధీ ఎత్తిపోతల పథకం కింద సాగునీరును కాలువ ద్వారా వెంటనే అందించాలని,రెండు రోజుల్లో కాలుల ద్వారా సాగునీరు అందించకపోతే రోడ్లపైకి ముక్కుమ్మడిగా రైతులు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

గిరిజనులకు సాగు భూముల పట్టాలు సాధించేవరకు బిజెపి పోరాటం

◆ బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా.కళ్యాణ్ నాయక్

వనపర్తి రూరల్, మార్చి 19 ప్రభాతవార్త: బుధవారం రోజు ఖిల్లా ఘనపూర్ మండలంమామిడివాడ శివారులోనిగిరిజన తండా వాసుల భూముల పట్టాల సాధనకై ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు రవినాయక్ ఆధ్వర్యంలో భూముల పరిశీలనకై వచ్చిన ముఖ్యఅతిథి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా.కళ్యాణ్ నాయక్,జిల్లా అధ్యక్షులు డి.నారాయతో కలిసి జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా. కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలం మామిడిమాడ శివారు సర్వే నెంబరు 339 లోని 463 ఎకరాల భూమి కొరకై వెనికి తండా, ముందరి తండా, మేడిబావితండా,కర్నేతండా,ఆముదం బండతండా, చిన్న పేరుతండా, మిత్యాతండా, భీముని తండా తదితర ఎనిమిది గిరిజన గ్రామాలలో 70 యేళ్ళుగా సాగు చేస్తున్న భూముల పట్టాల కొరకై 150 గిరిజన కుటుంబాలు ఉద్యమం చేయడం చాలా బాధాకరంగా ఉందని ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు హామీలిచ్చి మోసం చేశారని గిరిజనులకు పట్టాలిప్పించే వరకు బిజెపి పార్టీ తోడుగా ఉంటుందని పేర్కొన్నారు. గతంలో వ్యవసాయ మంత్రిగా ఉన్న నిరంజన్ రెడ్డి 2018 ఎన్నికల్లో గెలిస్తే పట్టాలిప్పిస్తానని హామీ ఇచ్చి గెలిచాక మోసం చేశాడని వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల పేరిట దశాబ్దాలుగా గిరిజనులు సాగు చేస్తున్న వందలాది ఎకరాలను కొల్లగొట్టిన మాజీ మంత్రి గిరిజనులకు ప్లాట్ల పేరిట మోసం చేశారన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన మేఘా రెడ్డి గెలిచి 15 నెలలు అయినా కూడా గిరిజనుల సమస్యల పట్ల ఆలోచించే తీరిక లేదని రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై గిరిజనులను మోసం చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వనపర్తితో ప్రత్యేక సంబంధం ఉందని ప్రస్తుత ఎమ్మెల్యే మెగారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి గిరిజన సమస్యల సాధనకు ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆదేశాలతో 463ఎకరాల భూములు గిరిజనులకు పట్టా సాధించడానికి భారతీయ జనతా పార్టీ ఉద్యమ కార్యాచరణతో ముందుకు రాబోతున్నదని దమ్ముంటే కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, ఎస్ టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, రాజు నాయక్, తిరుపతి నాయక్, రామకృష్ణ నాయక్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, యువమోర్చా అధ్యక్షులు ఎద్దుల రాజు, ప్రధాన కార్యదర్శి నవీన్ చారి,ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఆగపోగు చాణక్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, మార్చి 19 ప్రభాతవార్త: 2024,25 రబీ సీజన్ కు సంబంధించి రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన చాంబర్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లుతో కలిసి రబీ సీజన్ వరి కొనుగోలుపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ 2024,25 రబీ సీజన్‌కు సంబంధించి రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ రెండో వారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నట్లు, అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల పరిధిలో ధాన్యం ఉత్పత్తిని బట్టి గ్రామంలో ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి, సన్న రకం ఎన్ని పెట్టాలి, దొడ్డు రకం ఎన్ని పెట్టాలి అనేది పకడ్బందీగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో ప్రణాళిక సిద్ధం చేయాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. మార్చి 25లోపు బరువు కొలిచే యంత్రాలు, తేమ కొలిచే మిషన్లు అందుబాటులోకి తెచ్చుకోవాలనిమార్కెటింగ్ అధికారిని ఆదేశం చారు. అదేవిధంగా, ఏఈఓ లకు, ధాన్యం కొను గోలు కేంద్రాల ఇన్చార్జిలకు సన్నరకం ధాన్యాన్ని గుర్తించే విధానంపై ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు. అంతేకాకుండా, రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలు ఇస్తేనే వారికి ధాన్యం కేటా యించడం జరుగుతుందని, బ్యాంకు గ్యారం టీలు ఇవ్వని వారికిధాన్యం కేటాయించడం ఉండబోదని స్పష్టం చేశారు. ఇళ్ల నిర్మాణం ప్రారంభం చేసేవిధంగా చర్యలు తీసుకోవాలి ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులందరూ ఈ నెలాఖరులోపు ఇళ్ల నిర్మాణం ప్రారంభం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి తహసిల్దార్లు, ఎంపీడీవోలు వెబ్‌ఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఎంపిక చేయబడిన 15 గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికై మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణం ప్రారంభం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఇంకా ఇంటి నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులందరికీ ఇళ్ల నిర్మాణం పై అవగాహన కల్పించాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతి ఒక్క విషయాన్ని వారికి స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఉపాధి హామీ పనులు చేసే పని ప్రదేశాల్లో కూలీలకు తాగునీరు, చలువనీడ సహా ఇతర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎంపీడీవోలను ఆదేశించారు. అదేవిధంగా లేబర్ టర్న్ అవుట్, యావరేజ్ ఏజ్ రేట్ కూడా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, డిఆర్డిఓ ఉమాదేవి, పౌర సరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, డి.యం. సివిల్ సప్లై జగన్ , జిల్లా సహకార శాఖ అధికారి ప్రసాదరావు, హౌసింగ్ అధికారులు విఠోబా, పర్వతాలు, వెబ్ ఎక్స్ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి వినోద్ కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 19 ప్రభాతవార్త: రాజీవ్ యువశక్తి వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీగా వెళ్లి రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టినందుకు మరియు బీసీలకు 42 రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ ఆమోద బిల్‌ఏకగ్రీవంగా అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పేరుతో రూ.6000 కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత ఎవరైనా ఏప్రిల్ 5, 2025వ తేదీ వరకుఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం కింద ఒక్కొక్కరు రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు లబ్ధి పొందవచ్చు అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకులకు ఈ యొక్క పథకం ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శినానిగౌడ్, వివిధ మండ లాల అధ్యక్షులు వినోద్, శ్రీకాంత్, మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మహేష్, భాషమోని రాములు,తాడూర్ మండల మాజీ అధ్యక్షులు అన్వర్ మరియు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

కల్వకుర్తి, మార్చి 19 ప్రభాతవార్త: కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీలకు తీన్మార్ మల్లన్న బృందం తరపున పరీక్ష ప్యాడ్లను అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినీలు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థినీలకు తీన్మార్ మల్లన్న నియోజకవర్గ అధ్యక్షులు రుక్కుల్ గౌడ్, ఆనంద్‌గౌడ్ పరీక్ష ప్యాడ్లను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించడానికి చాలా కష్టప డాల్సి వస్తుందని అన్నారు. 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని సూచించారు. పై చదువులకు సంబంధించి విద్యార్థినీలకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. పాఠశాల హెచ్.ఎం ప్రసూన మాట్లాడుతూ విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన బృందం సభ్యులకు, ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ మహమ్ముదా బేగం, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, విద్యార్థి సంఘం నాయకులుదారమోని గణేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు...

బీసీ బిల్లు ఆమోదించడం బీసీ సంఘాల పోరాటాల ఫలితమే

మహబూబ్‌నగర్, మార్చి 19 ప్రభాతవార్త: రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42 శాతం అమలుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిల్లు పెట్టి ఆమోదించడం బీసీ సంఘాల పోరాటాల ఫలితంగానే సాధ్యమైందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్ అన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అన్ని రంగాలలో వెనుకబడిన బీసీ వర్గాలకు ఈ బిల్లుతో ఆయన కనీసం ఆర్థికంగా, రాజకీయంగా, విద్య పరంగా, రిజర్వేషన్ల పరంగా ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుల గణన చేసి బీసీల లెక్కలు తీసి అసెంబ్లీలో 42 శాతం అమలుకు బిల్లు పెట్టడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎమ్మెల్యేలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇదే విధంగా కేంద్ర ప్రభుత్వం పై అన్ని పార్టీల మద్దతు తీసుకొని వత్తిడి తెచ్చి బిల్లుకు చట్ట బద్ధత కల్పించి అమలు అయ్యే విధంగా కృషి చేయాలని శ్రీనివాస్ సాగర్ కోరారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షులు అశ్విని సత్యం, బీసీ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, బీసీ సమాజ్ మహబూబ్‌నగర్ జిల్లా కో కన్వీనర్ విశ్వనాథ్, బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కో కన్వీనర్ పి.కేశవులు, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ ఆంజనేయులు, పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి సుకుమార్, నాయిబ్రాహ్మణ సంఘంనాయకులు వీరప్ప,ముదిరాజ్ సంఘం నాయకులు భీమేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

రేపటి నుండి పదో తరగతి పరీక్షలు

●21 నుండి 4 వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు

ఇటిక్యాల, మార్చి 19 ప్రభాతవార్త : ఈనెల 21వ తేదీ శుక్రవారం నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 .30 గంటల వరకు వార్షిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు.ఇటిక్యాల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండలంలోని 6 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు అలాగే మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు మొత్తం 191 మంది పరీక్షకు హాజరు కానుండగా 121 మంది తెలుగు మీడియం విద్యార్థులు,70 మంది ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు కొనసాగుతుండగా పరీక్ష కేంద్రానికి ముందుగానే విద్యార్థులు చేరుకోవాలని అలాగే కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. అదేవిధంగా ఎర్రవల్లి కొత్త మండలంలో 3 పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా కోదండపురం ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 127 మంది, కొండేరు ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 146, ఎర్రవల్లి మండల కేంద్రంలో 136 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు కొనసాగుతున్నట్లు ఎంఈఓ అమీర్ పాష తెలిపారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అలాగే పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయబడుతుందని విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఎంఈఓ అమీర్ పాష తెలిపారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు : జిల్లా ఎస్పీ

గద్వాల, మార్చి 19 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ 2023 భారతీయ నాగరిక్ సురక్షా సంహిత అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా లో 40 పరీక్షా కేంద్రాలలో 7,717 మంది విద్యార్థులు వ్రాసే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారంసేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

తెల్లారిన బతుకులు

◆ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం ◆ జల్లాపురం గ్రామంలో విషాద ఛాయలు

అలంపూర్, మార్చి 19 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా కోదండపురం పిఎస్ పరిధిలో 44వ జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. ప్రమాదానికి సంబంధించి ఎస్సై మురళి తెలిపిన వివరాల ప్రకారం మానవపాడు మండలం జల్లాపురం గ్రామానికి చెందిన హరిజన బీసన్న (36), మహమ్మద్ రఫీ (62) తన ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం వెళ్తుండగా కోదండపురం శివారులోని జాతీయరహదారిపై రోడ్డు దాటుతుండగా బెంగళూరు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని బలగా ఢీకొనడంతో బైక్ పై ఉన్న బీసన్న, మహమ్మద్ రఫీలు తీవ్ర గాయాల పాలై స్పృహ కోల్పోయి పడి ఉన్నారు. సమాచారం అందుకున్న హైవే అంబులెన్స్ సిబ్బంది గాయపడిన వారిని చికిత్స నిమిత్తం గద్వాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు చనిపోయినట్లుగా నిర్ధారించారు. కాగా ప్రమాదంలో మృతి చెందిన బీసన్నకు ముగ్గురు పిల్లలు, మహ్మద్ రఫీకి ముగ్గురు ఆడపిల్లలు కొడుకు ఉన్నట్లు తెలిపారు. మృతుని భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో జల్లాపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తులు

ఎన్నికల హామీలను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

లేదని అవి అమలయ్యేటటువంటి అవకాశం లేదు అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్రంలో 30 లక్షల పైచిలుకు అర్హులు ఉంటే కేవలం 5లక్షల కే సరిపడా నిధులు కేటాయింపు చేశారని అదే విధంగా వ్యవసాయ కూలీలు రాష్ట్రంలో 40 లక్షల పైచిలుకు అర్హులు ఉంటే కేవలం నాలుగు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధుల కేటాయింపు చేశారని రైతాంగానికి గతం కంటే ప్రస్తుతం తక్కువ నిధులు కేటాయింపు చేయడం అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ లకు ఎన్నికలకు ముందు డిక్లరేషన్ల పేరుతో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ బడ్జెట్లో నిధులను కేటాయించే దాంట్లో రాష్ట్రంలో జనాభా శాతానికి అనుగుణంగా లేవని దీని ద్వారా ఇచ్చిన హామీలు అమలు అయ్యే అవకాశం లేదని విమర్శించారు. రాష్ట్రంలో మైనార్టీలకు ఇచ్చిన కేటాయింపులు, విద్యారంగానికి కేటాయించిన కేటాయింపులు, గతం కంటే తక్కువగా ఉన్నాయని దీని ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేసే దిశగా ఏమాత్రం ప్రయత్నం లేదని విమర్శించారు. ఆసరా పింఛన్ల కేటాయింపులు మహిళలకు 2500 వీటిని పూర్తిగా విస్మరించడం జరిగిందని ఈ బడ్జెట్ ను మరొకసారి పరిశీలించి ఎన్నికల హామీలకు అనుగుణంగా కేటాయింపులు చేసి ఖర్చు పెట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్ చేశారు.

తాళాలు వేసిన ఇండ్లే వాళ్ల టార్గెట్

◆పగటి పూట ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల అరెస్టు

◆జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు ◆జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

నేరస్తులను మీడియా ఎదుట ప్రవేశపెట్టిన పోలీసులు

వనపర్తి క్రైమ్, మార్చి19 ప్రభాతవార్త: జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో నేరస్తులను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించిన పోలీసులు జలగరి ముత్తు, దుల్లోల రాజు అనే నేరస్తులు గాంధీనగర్ కాలనీ, వనపర్తి పట్టణానికి చెందిన వీరు తాగుడుకు, జల్సాలు, కోడి పందేలు, ఇతర వ్యసనాలకు అలవాటుపడి ఎలాంటి కష్టం చేయకుండా డబ్బులు సంపాదించాలని తప్పుడు దారిలో గొర్రెల దొంగతనం చేసి పోలీసులకు పట్టుడి జైలుకు వెళ్ళిన సంఘటన పానగల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిందని అట్టి కేసులో జైలుకు వెళ్ళిన సమయంలో జైలులో జడ్చర్లకు చెందిన మూర్తి పరిచయమయ్యాడు. తాళం వేసిన ఇండ్లల్లో దొంగతనం చేస్తే బంగారు, వెండి వస్తువులు, నగదు దొరుకుతాయి. బంగారు, వెండి వస్తువులను అమ్ముకుంటే ఎక్కువ డబ్బులు వస్తాయని నమ్మించాడు. అతని మాటలకు ఆశపడిన నిందితులను పగటి పూట తాళం వేసి ఉన్న ఇళ్ళపై రెక్కి నిర్వహిస్తారని పథకం ప్రకారం ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగుల గొట్టి బీరువాలో ఉన్న బంగారు, వెండి వస్తువులు, నగదును దొంగిలించుకు పోవడం అలవాటుగా మార్చుకున్నారని ఎస్పీ తెలిపారు. నేరస్తులు జలగరి ముత్తు 31, దుల్లోల రాజు 30, బొల్లిమోని 26 కిట్టు అనే పై వ్యక్తులు ఇదివరకు చే